జగిత్యాలటౌన్: నిరసన తెలుపుతున్న జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత, తదితరులు

రాయికల్: అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

సారంగాపూర్: బీర్‌పూర్‌లో..

గొల్లపెల్లి: మండల కేంద్రంలో..

లగచర్ల రైతులను విడుదల చేయాలి

- జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణుల నిరసన
- అంబేద్కర్ విగ్రహాలకు వినతి పత్రాలు

వెల్గటూర్: అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

సారంగాపూర్: సారంగాపూర్‌లో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

సారంగాపూర్/ కొడిమ్యాల/వెల్గటూర్/ రాయికల్/ధర్మపురి/పెగడపల్లి/గొల్లపెల్లి, డిసెంబర్ 17: లగచర్ల రైతులపై అక్రమ కేసులు పెట్టి, వారిపై థర్డ్‌డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు జిల్లా వ్యాప్తంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. లగచర్ల రైతులపై సర్కారు అవలంబిస్తున్న నిరంకుశ వైఖరికి నిరసనగా అంబేద్కర్ విగ్రహాలకు వినతి పత్రం సమర్పించారు. నమోదు చేసిన అక్రమ కేసులను తొలగించి, వారిని బేషరతుగా విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాగా, సారంగాపూర్, బీర్‌పూర్‌లోని అంబేద్కర్ విగ్రహాలకు బీఆర్ఎస్ నాయకులు వినతి పత్రాలు అందజేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ కొల్ముల రమణ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తేలు రాజు మాట్లాడుతూ, లగచర్ల రైతులను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వారికి బీఆర్ఎస్ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమాల్లో సింగిల్ విండో మాజీ చైర్మన్లు సాగి సత్యం రావు, మెరుగు రాజేశం, మాజీ సర్పంచ్ బల్మూరి నారాయణ రావు, బీఆర్ఎస్ నాయకులు అనంతుల గంగారెడ్డి, సాంబారి గంగాధర్, మ్యాకల జలేందర్, దావన్‌పెల్లి మహేశ్, అరవింద్, మరిపెల్లి శేఖర్, ఫక్రుద్దీన్, గడ్డమీది రాంచంద్రం, చెట్‌పెల్లి సత్యనారాయణ, చిగురు రాములు, తదితరులు పాల్గొన్నారు. కొడిమ్యాలలోని అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పులి వెంకటేశం, నాయకులు కొత్తూరి స్వామి, రాచకొండ చంద్రమోహన్, సల్మాన్, పర్లపల్లి ఆనందం, బైరి వెంకటి, ప్రభుదాస్ పాల్గొన్నారు. వెల్గటూర్,

కొడిమ్యాల: మండల కేంద్రంలో..

ఎండపల్లి మండల కేంద్రాల్లో అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు సింహాచలం జగన్, రాంచందర్‌గౌడ్, నాయకులు పత్తిపాక వెంకటేశ్, గాజుల మల్లేశం, మెతుకు స్వామి, జూపాక కుమార్, మూగల సత్యం, రంగు తిరుపతి, ఎర్రోళ్ల మహేశ్, కొప్పుల సురేశ్, సునీల్, రాజయ్య, మల్లేశ్, రాజమ్మ, భాను, శ్రీనివాస్ పాల్గొన్నారు. రాయికల్‌లోని అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు వినతి పత్రం అందజేసి, నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు బర్కం మల్లేశ్, ఎలిగేటి అనిల్, ప్రధాన కార్యదర్శులు రత్నాకర్ రావు, మహేశ్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు స్పందన-సాగర్ రావు, కౌన్సిలర్లు తురగ శ్రీధర్ రెడ్డి, మహేందర్, మాజీ ఎంపీపీ సంధ్యారాణి-సురేందర్ నాయక్, ఏఎంసీ మాజీ చైర్మన్లు ఎలగందుల ఉదయశ్రీ, మారంపెల్లి రాణి-సాయికుమార్, మాజీ ఎంపీటీసీలు దొంతి నాగరాజు, రాజేందర్ గౌడ్, నాయకులు కొల్లూరి వేణు, సోహైల్, కంటె గంగారాం, గణేశ్, శ్రీను, వెంకటేశ్ నాయక్, సంజీవ్, ప్రసాద్, సోమన్న పాల్గొన్నారు. ధర్మపురిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బీఆర్ఎస్ నాయకులు నిరసన తెలిపారు. ప్రభుత్వ వైఖరిపై అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డీసీఎమ్మెస్ చైర్మన్ డా.ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ, లగచర్ల రైతులకు ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అయ్యోరి రాజేశ్‌కుమార్, వేణు, యూనుస్, అనంతుల లక్ష్మణ్, శేఖర్, రాజేశ్, మహేశ్, విజయ్, రాజన్న పాల్గొన్నారు. పెగడపల్లిలోని అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు లోక మల్లారెడ్డి, నంచర్ల విండో చైర్మన్ మంత్రి వేణుగోపాల్, నాయకులు మాదారపు కరుణాకర్‌రావు, బొమ్మెన స్వామి, నాగుల రాజశేఖర్, చిందం తిరుపతి, ఉప్పలంచ లక్ష్మణ్, మడిగెల తిరుపతి, వెల్మ సత్యనారాయణరెడ్డి,

ధర్మపురి: మండల కేంద్రంలో..

పెద్ది రమేశ్, రాచకొండ ఆనందం, ఈరవేని రాజమల్లు, లక్ష్మీనారాయణ, పాశం తిరుపతి, అందె వెంకటేశం వినతి పత్రం సమర్పించారు. గొల్లపెల్లిలో అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు గోస్కుల జలేందర్, గంగాధర్, చందోళి పీఏసీఎస్ చైర్మన్ వెంకటమాధవరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ హనుమాండ్లు, మాజీ వైస్ ఎంపీపీ ఆవుల సత్యం వినతి పత్రం అందజేశారు.

పెగడపల్లి: మండల కేంద్రంలో..

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా బింగిసరపు@ బింగి సారపు శ్రీనివాస్ S/o. రాజం@ రాజయ్య R/o. పటేల్‌రోడ్ కోరుట్ల, జగిత్యాల జిల్లా గారు మార్టిగేజ్ లోను నిమిత్తము జగిత్యాల జిల్లా కోరుట్లలోని చాకలివాడ లొకాలిటీలో విస్తీర్ణం: 133.92 చ.గ.లలో గల ఇల్లు నెం. 3-2-44/1(కొత్తది) 3-2-44(పార్ట్ పాతది) గల దానిని INDUSIND BANK LTD కరీంనగర్ బ్రాంచ్ గారికి తనఖా పెట్టుటకు దరఖాస్తు సమర్పించియున్నారు. లోగడ బింగిసరపు@ బింగి సారపు శ్రీనివాస్ గారు ఇట్టి ప్రాపర్టీని బింగి సారపు రాజం@ రాజయ్య S/o. ఎల్లయ్య R/o. పటేల్ రోడ్, కోరుట్ల గారి నుండి రిజిస్టర్డ్ గిఫ్ట్‌డీడ్ నెం. 2228/2022 ద్వారా పొందినారు. ఇట్టి ఇంటికి హద్దులు : తూర్పు: 12ఫీట్ల రోడ్, పడమర: చంద్రగిరి దొబ్బులు గారి ఇల్లు నెం. 3-2-50, ఉత్తరం: బింగిసారపు ఎల్లయ్య గారి ఇల్లు నెం. 3-2-44 (మిగతా భాగము) దక్షిణం: గొల్లపెల్లి గణేష్ గారి ఇల్లు నెం. 3-2-45/3, కావున పై లోను వ్యవహారమునకు సంబంధించి ఎవరికైనా అభ్యంతరములు ఉన్న యెడల వ్రాత పూర్వక ఆధారాలతో (7) రోజులలో క్రింది చిరునామాలో గల వారికి తెలుపగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి సదరు లోను మంజూరు విషయంలో ఇండసిండ్ బ్యాంక్ లి॥ కరీంనగర్ బ్రాంచ్ వారు ప్రొసీడుకాగలరు.

ఇట్లు: సం/- **సాన చంద్రమోహన్,** అడ్వకేట్ TS/138/1995
ఫ్లాట్ నెం. 303, శ్రీ సాయి ఎవెన్యూ, ముకరంపుర, కరీంనగర్. సెల్: 9666077777 / 91414 99999

నమస్తే తెలంగాణ CLASSIFIED

లింక్ డాక్యుమెంట్ పోయినది

★ కోమటిరెడ్డి@ వెనుగంటి శ్రీలత W/o. అనిల్‌కుమార్ వెనుగంటి 45 సం॥ ధర్మారం మండలంలోని ధర్మారం గ్రామంలోని 6-7 ఇంటికి చెందిన గిఫ్ట్‌డీడ్ డాక్యుమెంట్ నెంబర్॥ 2783/2012 పాత ఇంటి నుండి కొత్త ఇంటికి సామాన్ షిఫ్ట్ చేయగా లింక్ డాక్యుమెంట్ పోయినది. కావున దొరికినవారు క్రింది అడ్రస్ నందు సంప్రదించగలరు: ఫ్లాట్‌నెం॥1409, పుప్పాలగూడ, కాచగూడ మండలం, జిల్లా రంగారెడ్డి. లింగారెడ్డి-9100892805, తిరుపతి-8309660376
NTK-335040

CHANGE OF NAME

★ Mule Muninder S/o. Narsaiah My Spouse Name Mule VijayaLaxmi (Old Name) H.No. 4-131/1, Satrajupally Vemulawada Mandal Rajanna Sircilla Dist. My Spouse Name was Changed to MULE LAXMINARASAMMA (New Name)
NTK-337452

WANTED SALESMEN

★ Shifa Herbal Oil's లో పని చేయుటకు 10th Pass అయి Telugu, Hindi, English, వచ్చిన వారు కావలెను. 10000+Bonus+,20L Insurance+ Company Vehicle. Sircilla.Cell: 8247082435
NTK-337453

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

లక్ష్మీపూర్‌ను సందర్శించిన సీబీఐ మాజీ జేడీ

జగిత్యాల టౌన్, డిసెంబర్ 17: లక్ష్మీపూర్ గ్రామాన్ని సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ మంగళవారం రిటైర్డ్ ఏడీఏ అశోక్‌కుమార్‌తో కలిసి సందర్శించారు. వారికి గ్రామ రైతులు ఘన స్వాగతం పలికారు. మొదట స్థానిక వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేశారు. అనంతరం స్థానిక లక్ష్మీపూర్ రైతు పరస్పర సహకార సంఘం, లక్ష్మీపూర్ రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆఫీసు, గోదాములను పరిశీలించారు. రైతులు, సిబ్బందిని సంఘం ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యకలాపాలపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామ పంచాయతీ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ జేడీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, రైతులంతా సంఘంగా ఏర్పడి ముందుకు సాగడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యూత్ ఫర్ యాంటీకరప్షన్ సంస్థ ప్రతినిధి రాజేందర్‌రెడ్డి, సంఘం జిల్లా అధ్యక్షుడు కొప్పెర వెంకట్‌రెడ్డి, చైతన్య హైస్కూల్ చైర్మన్ క్యాతం గంగారెడ్డి, లక్ష్మీపూర్ సహకార సంఘం చైర్మన్ మన్నాల తిరుపతిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ గర్వందుల చిన్న గంగయ్య, మాజీ వైస్ చైర్మన్ మామిడి తిరుపతిరెడ్డి, డైరెక్టర్లు కొట్టాల మోహన్‌రెడ్డి, నల్ల రాజేశ్వర్‌రెడ్డి, గడ్డం లింగారెడ్డి, నలువాల పోషయ్య, ఏలేటి రాజిరెడ్డి, ఏలేటి స్వామిరెడ్డి, గడ్డం తిరుపతి, సంగెపు తిరుపతి, తీపిరెడ్డి తిరుపతిరెడ్డి, కాటిపెల్లి కుమార్, మనోహర్, తిరుపతి, గడ్డం రాజిరెడ్డి, జయంత్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల అరెస్టు సరికాదు

జగిత్యాల, డిసెంబర్ 17: జీపీ ఉద్యోగులు, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్లిన వారిని అరెస్టు చేయడం సరికాదని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా కన్వీనర్ పుప్పాల శ్రీకాంత్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అసెంబ్లీ సమావేశాల్లో గ్రామ పంచాయతీ కార్మికుల డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చకపోతే సమ్మెకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

పెన్షనర్లను గౌరవించాలి

జగిత్యాల, డిసెంబర్ 17: పెన్షనర్లను ప్రతి ఒక్కరూ గౌరవించాలని జిల్లా ట్రెజరీ అధికారి సోఫియా పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని సీనియర్ సిటీజన్స్ కౌన్సెలింగ్ కేంద్రంలో తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన జాతీయ పెన్షనర్ల దినోత్సవానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి, పెన్షనర్ల పితామహుడు నకారా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. 86 మంది పెన్షనర్లను విశిష్ట పురస్కారాలతో సన్మానించారు. పెన్షనర్లకు పొదుపు పథకాలపై ఐసీఐసీఎస్ బ్యాంకు మేనేజర్ రాజ్ కుమార్, సఖీ సేవలపై అడ్మిన్ లావణ్య అవగాహన కల్పించారు. జిల్లా ట్రెజరీ అధికారి సోఫియా మాట్లాడుతూ, పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్‌తో పాటు సంఘ సభ్యులను అభినందించారు. జిల్లా ఏటీవో మధుకుమార్, ఎస్టీవో గణేశ్, అసిస్టెంట్ రవి, సీనియర్ సిటీజన్స్ ఫోరం సభ్యులు పాల్గొన్నారు.

స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు పరిశీలన

మెట్‌పల్లి/జగిత్యాల టౌన్/కోరుట్ల/మేడిపల్లి, డిసెంబర్ 17: జిల్లాలోని మోహన్‌రావుపేట జెడ్పీహెచ్ఎస్, కోరుట్ల జెడ్పీహెచ్ఎస్, మెట్‌పల్లి జెడ్పీహెచ్ఎస్ (బాలికలు), మేడిపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో మంగళవారం నిర్వహించిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను జిల్లా విద్యాధికారి రాము సందర్శించారు. ఉపాధ్యాయుల హాజరు, ఎఫ్ఎల్ఎన్ నిర్వహణ, ఎఫ్ఎల్ఎన్ ద్వారా విద్యార్థుల ప్రగతిపై చర్చించారు. పాఠశాలల వారీగా వివరాలను పరిశీలించారు. పాఠశాల పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. అనంతరం మేడిపల్లి కేజీబీవీని తనిఖీ చేశారు. పాఠశాల నిర్వహణ, సిలబస్ గురించి విద్యార్థుల ద్వారా ఆరా తీశారు. వంటశాలలో సరుకుల నాణ్యతను పరిశీలించారు. పదో తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత వచ్చేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కో-ఆర్డినేటర్ రాజేశ్, ఎంఈవోలు నరేశం, చంద్రశేఖర్, హెచ్ఎంలు, తదితరులు పాల్గొన్నారు.

నాగులపేటలో సినీ ఫక్కీలో చోరీ

కోరుట్ల రూరల్, డిసెంబర్ 17: మండలంలోని నాగులపేటలో రాగి, ఇత్తడి, వెండి, బంగారు వస్తువులు పాలీష్ చేస్తామని గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు వచ్చి సినీ ఫక్కీలో ఓ మహిళా పుస్తెల తాడును ఎత్తుకెళ్లారు. బాధితురాలు, పోలీసుల కథనం ప్రకారం... గ్రామానికి చెందిన నక్క జమున ఇంటికి మంగళవారం ఇద్దరు వ్యక్తులు రాగి, ఇత్తడి, వెండి, బంగారు వస్తువులకు పాలీష్ చేస్తామని వచ్చారు. మొదట తిరస్కరించిన జమున, తన రెండు తులాల పుస్తెల తాడును పాలీష్ చేయడానికి వారికిచ్చింది. పాలీష్ చేయడానికి పసుపు తెమ్మనగా తీసుకొచ్చిన జమున వారు తెచ్చుకున్న పాత్రలో పుస్తెల తాడును కడిగినట్లు చేశారు. వట్టి పుస్తెల తాడును జమునకు ఇచ్చి వెళ్లారు. కొద్ది సేపటి తర్వాత జమున పుస్తెల తాడును చూసుకునే సరికి బంగారు గొలుసు కాకుండా వట్టితాడు ఉండడంతో బోరుమంది. జమున ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నమ్ముకున్న కాంగ్రెస్ నట్టేట ముంచింది

జగిత్యాల, డిసెంబర్ 17: ఎన్నికల్లో నమ్మి ఓటు వేస్తే కాంగ్రెస్ పార్టీ సమగ్ర శిక్షా ఉద్యోగులను నట్టేట ముంచిందని జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత పేర్కొన్నారు. తమ డిమాండ్లను నెరవేర్చాలని సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తా వద్ద చేపట్టిన సమ్మెకు మంగళవారం ఆమె సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా జడ్పీ మాజీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మీ డిమాండ్లు నెరవేరుస్తామని ఆనాడు రేవంత్ రెడ్డి వాగ్దానం చేశారని, ఏడాది గడిచినా పరిష్కరించలేదన్నారు. సమగ్ర శిక్షా ఉద్యోగుల డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చే వరకు బీఆర్ఎస్ తరపున అండగా ఉంటామని స్పష్టం చేశారు. ఆమె వెంట బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు గట్టు సతీశ్, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ హరి చరణ్ రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్‌పర్సన్ శీలం ప్రియాంక, అర్బన్, రూరల్ మండలాల అధ్యక్షులు తుమ్మ గంగాధర్, ఆనంద రావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆనందరావు, పట్టణ ఉపాధ్యక్షుడు వొల్లం మల్లేశ్, కౌన్సిలర్లు దేవేందర్ నాయక్, అవారి శివకేశరీ బాబు, నాయకులు ఎల్లాల దామోదర్ రావు, చిట్ల రమణ, వెంకటేశ్వరావు, గంగారెడ్డి, హరీశ్, సనీత్ రావు, ప్రణయ్, నగేశ్, ప్రతాప్, గంగారెడ్డి, భగవాన్, సాయి బాలే చందు, వేణుమాధవ్, చింతల గంగాధర్, రిజ్వాన్, నక్క గంగాధర్, తదితరులు పాల్గొన్నారు. అలాగే, సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మెకు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ మద్దతు తెలిపారు. ఆయన వెంట బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు బ్రహ్మండ బేరి నరేశ్, మసిపట్ల రాజేందర్, రిటైర్డ్ హెచ్ఎంలు ప్రభాకర్ రావు, వెంకటరమణ, తదితరులున్నారు. అలాగే, సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మెకు తపస్ రాష్ట్ర కార్యదర్శి రొట్టె శ్రీనివాస్ సంఘీభావం తెలిపారు. అనంతరం సమగ్ర శిక్షా ఉద్యోగులు దీక్షా శిబిరం వద్ద బతుకమ్మ ఆడి నిరసన తెలిపారు. సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాజు, ప్రధాన కార్యదర్శి రవీందర్, పురుషోత్తం, లింగమల్ల శ్రీనివాస్, రాజ్ కుమార్, సంధ్య, వనిత, రాజేశ్, భారతి, అశోక్, సత్యనారాయణ, సమత పాల్గొన్నారు.

నిబంధనల మేరకు రవాణా చేయాలి

జగిత్యాల కలెక్టరేట్, డిసెంబర్ 17: నిబంధనల ప్రకారం వాహనాల్లో గ్రానైట్, ఇసుక, కంకర వంటి వాటిని రవాణా చేయాలని మైన్స్ ఏడీ జైసింగ్ సూచించారు. భూగర్భ గనులు, రవాణా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్డులో మంగళవారం వాహనాలు తనిఖీ చేశారు. పరిమితికి మించి లోడ్‌తో ఇసుకను తరలిస్తున్న లారీకి రూ. 3,250 జరిమానా విధించినట్లు మైనింగ్ ఏడీ జైసింగ్ తెలిపారు. ఈ తనిఖీల్లో రాయల్టీ ఇన్‌స్పెక్టర్ తిరుపతి రావు, రవాణా శాఖ కానిస్టేబుల్ బాలు తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల నిరసన

జగిత్యాల, డిసెంబర్ 17: మధ్యాహ్న భోజన కార్మికులు తమ డిమాండ్లు నెరవేర్చాలని జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట మంగళవారం రెండో రోజు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం నాయకులు మాట్లాడుతూ, పెండింగ్‌లో ఉన్న గుడ్ల బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ కార్యాలయ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షురాలు ముత్యాల గౌరమ్మ, జిల్లా నాయకులు ఇందూరి సులోచన, వెల్మలపల్లి వెంకటాచారి, పద్మ, సరిత, రుక్మ, భాగ్యలక్ష్మీ, గంగవ్వ తదితరులు పాల్గొన్నారు.

పశువైద్య, సంవర్ధక శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష

జగిత్యాల, డిసెంబర్ 17: జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం జిల్లా పశువైద్య, పశుసంవర్ధక శాఖ అధికారులు, వెటర్నరీ డాక్టర్లతో కలెక్టర్ బీ సత్యప్రసాద్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశువైద్య, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎస్ఎల్ మనోహర్, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ నరేశ్, వెటర్నరీ డాక్టర్లు పాల్గొన్నారు.

తప్పిపోయిన విద్యార్థి ఆచూకీ లభ్యం

మెట్‌పల్లి, డిసెంబర్ 17: మెట్‌పల్లి శివారులోని ఓ ప్రైవేట్ పాఠశాల నుంచి తప్పిపోయిన ఓ విద్యార్థి ఆచూకీని పోలీసులు పది గంటల్లో గుర్తించారు. సీఐ నిరంజన్‌రెడ్డి కథనం ప్రకారం.. పట్టణంలోని ఆదర్శనగర్‌కు చెందిన నాంపల్లి శ్రీరామన్ ఆరపేట శివారులోని ఓ ప్రైవేట్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. మంగళవారం వేకువజామున పాఠశాల హాస్టల్ నుంచి వార్డెన్ ఫోన్ వెంట తీసుకొని పారిపోయాడు. యాజమాన్యం విద్యార్థి ఇంటికి సమాచారమివ్వగా, తండ్రి లక్ష్మీనర్సయ్య ఫిర్యాదు మేరకు ఎస్ఐ కిరణ్‌కుమార్ మిస్సింగ్ కేసు నమోదు చేసి, గాలింపు చేపట్టారు. సీడీఆర్ సాంకేతికను ఉపయోగించి తప్పిపోయిన బాలుడు పెద్దపల్లిలోని కొలనూరు రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్నాడని గుర్తించారు. సమీపంలోని పోత్కపల్లి పోలీస్ స్టేషన్ బ్లూకోల్ట్స్ కానిస్టేబుల్ శంకర్ సహాయంతో బాలుడిని పట్టుకున్నట్లు సీఐ తెలిపారు. కాగా, బాలుడిని పట్టుకున్న సీఐ, ఎస్ఐ, సిబ్బందిని ఎస్పీ అశోక్‌కుమార్ అభినందించారు.

విద్యార్థులకు ధ్యాన శిక్షణ తరగతులు

కొడిమ్యాల, డిసెంబర్ 17: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మంగళవారం ధ్యాన శిక్షణ తరగతులు నిర్వహించారు. హార్ట్ ఫుల్ ఫౌండేషన్ మెంటర్ మంచాల కృష్ణ మాట్లాడుతూ, విద్యార్థులు రోజూ ధ్యానం చేస్తే జ్ఞాపక శక్తి పెంపొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జీ ప్రిన్సిపాల్ వేణు, అధ్యాపకులు పాల్గొన్నారు.

విద్యార్థికి అభినందన

జగిత్యాల టౌన్, డిసెంబర్ 17: జిల్లా కిక్ బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కిక్ బాక్సింగ్ పోటీల్లో ఓల్డ్ హైస్కూల్ పదో తరగతి విద్యార్థి అభిలాష్ ప్రథమ స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ సాధించినట్లు పాఠశాల పీడీ రాధిక తెలిపారు. పాఠశాలలో మంగళవారం విద్యార్థిని ఉపాధ్యాయులు అభినందించి, సర్టిఫికెట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామానుజన్, జయశ్రీ, ఉపాధ్యాయ సంఘం నాయకుడు బోనగిరి దేవయ్య, రజాక్, కమలాకర్‌రెడ్డి, రాజేందర్, సత్యనారాయణ పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

మెట్‌పల్లి, డిసెంబర్ 17: పట్టణంలోని మార్కెట్ ఏరియాలో అమేర్ అనే వ్యక్తి ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన 15 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని పోలీసులు మంగళవారం పట్టుకున్నారు. బియ్యం సివిల్ సప్లై అధికారులకు అప్పగించారు. అమేర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కిరణ్‌కుమార్ తెలిపారు.

నేత్ర వైద్య శిబిరం

ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 17: మండలంలోని వర్షకొండ గ్రామపంచాయతీ వద్ద లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరాన్ని లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు శాంతభూషన్, రేకుర్తి కంటి దవాఖాన వైద్యుడు ప్రభాకర్ ప్రారంభించారు. శిబిరంలో 74 మందికి కంటి పరీక్షలు నిర్వహించి, ఉచిత మందులు పంపిణీ చేశారు. కంటి ఆపరేషన్ అవసరమున్న 26 మందిని ప్రత్యేక బస్సులో రేకుర్తి కంటి దవాఖానకు తరలించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి భువనగిరి భూమేశ్, లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు నేమూరి సత్యనారాయణ, చిన్నారెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

ఆలయ నిర్వహణ వీడీసీకే అప్పగించాలి

మెట్‌పల్లి రూరల్, డిసెంబర్ 17: వెల్లుల్ల ఎల్లమ్మ ఆలయ నిర్వహణ బాధ్యతలను తిరిగి గ్రామాభివృద్ధి కమిటీకే అప్పగించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. మంగళవారం ఎల్లమ్మ ఆలయ నిర్వహణను చూసుకునేందుకు దేవాదాయ శాఖ అధికారులు రాగా, గ్రామస్తులు అభ్యంతరం తెలిపారు. ఆలయ సమీపంలో గ్రామస్తులంతా సమావేశమై ఆందోళన చేపట్టారు. ఆలయ ఈవో కాంతారెడ్డి మాట్లాడుతూ, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే తాము ఇక్కడికి వచ్చామని, మీకేమైనా అభ్యంతరాలుంటే ప్రభుత్వం నుంచి విలీనాన్ని రద్దు చేస్తున్నట్లు ఉత్తర్వులు తీసుకురావాలని తెలిపారు. దీంతో గ్రామస్తులు పదిహేను రోజుల సమయం ఇవ్వాలని కోరగా, ఉన్నతాధికారులతో మాట్లాడిన ఈవో వారం రోజుల సమయం ఇస్తున్నట్లు పేర్కొన్నారు. కాగా, మెట్‌పల్లి సీఐ నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐ కిరణ్ కుమార్ పోలీసు బందోబస్తు చేపట్టారు.

పంటల సాగుపై అవగాహన

కొడిమ్యాల/సారంగాపూర్, డిసెంబర్ 17: కొడిమ్యాల మండలం పూడూర్, సారంగాపూర్, బీర్‌పూర్‌లోని రైతువేదికల్లో మంగళవారం రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా అన్నదాతలకు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. శాస్త్రవేత్తలు పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించారు.

జీపీ కారోబార్లు, కార్మికుల ముందస్తు అరెస్ట్

ఇబ్రహీంపట్నం: పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న జీపీ పారిశుధ్య కార్మికులు

రాయికల్/సారంగాపూర్/కోరుట్ల రూరల్/ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 17: రాష్ట్ర ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్లకుండా రాయికల్ మండల కారోబార్లను పోలీసులు మంగళవారం ముందస్తుగా అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా కారోబార్లు మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ సిబ్బంది బకాయి వేతనాలు చెల్లించాలని, రెండో పీఆర్సీ పరిధిలోకి తీసుకువచ్చి జీవో 60 ప్రకారం వేతనాలు కేటగిరీల వారీగా చెల్లించాలన్నారు. అరెస్టు అయిన వారిలో కారోబార్లు మహిపాల్, శ్రీనివాస్, జలెందర్, బత్తుల శంకర్, ప్రశాంత్, రాజేందర్, శ్రీను, రామస్వామి, లక్ష్మణ్, ప్రశాంత్ ఉన్నారు. బీర్‌పూర్ మండలంలో కారోబార్లు మ్యాడ గంగారెడ్డి, కనుక వికాస్, మంద రమేశ్, పట్టెం రమేశ్, పూదారి గంగాధర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు. కోరుట్ల మండలంలో కారోబార్లు వనతడుపుల అనిల్ కుమార్, రవికుమార్, ప్రమోద్‌ను అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు. అలాగే, ఇబ్రహీంపట్నం మండలంలోని పారిశుధ్య కార్మికులను ముందస్తుగా అరెస్టు చేశారు. ఇక్కడ పారిశుధ్య కార్మికుల సంఘం మండలాధ్యక్షుడు రమేశ్, జలేందర్, శ్రీకాంత్, హరిరాజ్, కార్మికులు తదితరులున్నారు.

సర్వే పకడ్బందీగా చేపట్టాలి

మల్లాపూర్, డిసెంబర్ 17: గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక సర్వేను అధికారులు పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశించారు. మండలంలోని సాతారం, వేంపల్లి గ్రామాల్లో మంగళవారం అధికారులు చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక సర్వేను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామాల్లో ఇండ్లు లేని నిరుపేద కుటుంబాలను పారదర్శకంగా గుర్తించి సమగ్ర వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. అలాగే, గ్రామాల్లో చేపట్టిన ప్రైమరీ హెల్త్ సబ్ సెంటర్ భవన నిర్మాణాలను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్, పీఆర్ ఈఈ రెహమాన్, హౌసింగ్ ఈఈ రాజేశ్వర్, తహసీల్దార్ వీర్‌సింగ్, ఎంపీడీవో జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

మేడిపల్లి, డిసెంబర్ 17 : భీమారం మండలం లింగంపేట గ్రామానికి చెందిన పలక హన్మక్క ఇటీవల మృతి చెందారు. కాగా, బాధిత కుటుంబ సభ్యులను దోసిలి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, సర్పంచుల ఫోరం మాజీ జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి నరేశ్‌రెడ్డి మంగళవారం పరామర్శించి, రూ. 5 వేల నగదు అందజేశారు. ఆయన వెంట మాజీ ఎంపీటీసీ పుప్పాల కొమురయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజిరెడ్డి, తదితరులున్నారు.

వెల్గటూర్, డిసెంబర్ 17: కిషన్‌రావుపేట గ్రామానికి చెందిన పిట్టల రాజమౌళి ఇటీవల విద్యుత్ షాక్‌తో మృతి చెందాడు. కాగా, గ్రామస్తులంతా రూ. 53 వేలు పోగు చేసి, మంగళవారం రాజమౌళి భార్య సుమలతకు అందజేశారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్‌రావు, వెంకటేశ్, దుంపటి సత్యం, నాని, లక్ష్మణ్, నర్సయ్య, లక్ష్మీకాంతం తదితరులు పాల్గొన్నారు.

సహకార సంఘాల్లో పౌర సేవలు

పెగడపల్లి, డిసెంబర్ 17: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా అన్ని రకాల పౌర సేవలు అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా సహకార అధికారి మనోజ్‌కుమార్ పేర్కొన్నారు. నంచర్ల సహకార సంఘంతో పాటు సంఘానికి సంబంధించిన బ్యాంక్ లావాదేవీలు, ఎరువుల గోదామును మంగళవారం ఆయన పరిశీలించారు. పలువురు రైతులకు రుణాల మంజూరు పత్రాలను అందజేశారు. ఇక్కడ సహకార అధికారి మల్లేశం, విండో సీఈవో రౌతు మధుకర్, సిబ్బంది ఉన్నారు.

పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి

మాట్లాడుతున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్‌రావు

కోరుట్ల, డిసెంబర్ 17: పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. పట్టణంలోని పెన్షనర్ల సంఘ భవనంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ పెన్షనర్ల దినోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ, పెన్షనర్ల భవనంలో వసతుల కల్పనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సంఘం ప్రతినిధులు రవిశంకర్, రాజేశ్వర్‌రావు, కిషన్, భూమానందం, ప్రకాశ్, రాఘవులు, కాంతారావు, వేణుగోపాల్, రాజేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

దివ్యాంగులకు వైద్య పరీక్షలు

జగిత్యాల రూరల్, డిసెంబర్ 17: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో జిల్లా సంక్షేమ, వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మంగళవారం దివ్యాంగులకు ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. పుట్టుకతోనే వెన్నముక వ్యాధితో బాధపడుతున్న 16 మంది దివ్యాంగులకు వివిధ పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి డాక్టర్ నరేశ్, జిల్లా వైద్యాధికారి ప్రమోద్, సూపరింటెండెంట్ రాములు, వైద్యుడు విజయ్ కుమార్ రెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్ కొండయ్య, సీనియర్ సహాయకుడు చంద్రమోహన్, కోఆర్డినేటర్ కుమార్, దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

క్షయ నివారణకు కృషి చేయాలి

జగిత్యాల అర్బన్, డిసెంబర్ 17: క్షయ నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ శ్రీనివాస్ కోరారు. క్షయ విజేతలకు టీబీ అలర్ట్ ఇండియా, ఇంపాక్ట్ ఇండియా ఆధ్వర్యంలో జగిత్యాల అర్బన్ ఆరోగ్య కేంద్రంలో మంగళవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు స్వాతి, డీపీపీఎం కట్ట హరీశ్, ఎంపీహెచ్ఎస్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

జగిత్యాల అర్బన్, డిసెంబర్ 17: జిల్లాలో ఉష్ణోగ్రతలు రోజురోజుకు తగ్గుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ అర్చన సూచించారు. మల్యాల మండలం ముత్యంపేట గ్రామాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఉదయం తొమ్మిది తర్వాత, సాయంత్రం ఐదు గంటల్లోగా పనులు ముగించుకోవాలని గ్రామస్తులకు సూచించారు.

డ్రమ్ సీడర్ విధానంపై అవగాహన

జగిత్యాల టౌన్, డిసెంబర్ 17: జగిత్యాల మండలం హస్నాబాద్ గ్రామంలో డ్రమ్ సీడర్ ద్వారా నేరుగా పొలంలో వరి విత్తనాలు వేసినట్లు జిల్లా వ్యవసాయాధికారి రాంచందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు డ్రమ్ సీడర్ ద్వారా సాగు విధానం గురించి వివరించారు.

దుబాయ్‌లో మల్లాపూర్ వాసి మృతి

మల్లాపూర్, డిసెంబర్ 17: దుబాయ్‌లోని ఫూజీర ప్రాంతంలో గల కుర్ఫఖాన్ ఘాట్ వద్ద రెండు రోజుల క్రితం దర్వేజ్ కంపెనీకి చెందిన బస్సు ప్రమాదవశాత్తు బోల్తాపడిన ఘటనలో మల్లాపూర్‌కు మానాల అశోక్(45)కు తీవ్ర గాయాలయ్యాయి. దవాఖానకు తరలించగా, చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.

కేడీసీసీబీ సేవలను వినియోగించుకోవాలి

కథలాపూర్, డిసెంబర్ 17: కేడీసీసీబీ సేవలను ప్రజలు వినియోగించుకోవాలని కథలాపూర్ బ్రాంచి మేనేజర్ విజయ్ పవన్ కోరారు. కథలాపూర్ మండలం చింతకుంట, కథలాపూర్ గ్రామాల్లో కేడీసీసీబీ సేవలపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు, వినియోగదారులు పాల్గొన్నారు.